

# MPEDA

వార్తాలేఖ

సంపుటి 1/ సంచిక 4/ ఏప్రిల్ 2018

పేజీ 03
వ్యాపార అంశాలపై చర్చించేందుకు రష్యా ఫెడరేషన్‌లో భారత ప్రతినిధుల బృందం పర్యటన

పేజీ 20
ఇంఫాల్‌లో జరిగిన 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్

పేజీ 36
సముద్ర ఆహార ఉత్పత్తులపై హెచ్.ఏ.సి.సి.పి.

ISSN 0245-7059

www.mpeda.gov.in

# విషయసూచిక

సంపుటి 1 / సంచిక 4 / ఏప్రిల్ 2018

**03**
రష్యా ఫెడరేషన్ లో పర్యటించిన భారత
ప్రతినిధులు వ్యాపార అంశాలపై చర్చించారు






**11**
ఫుడ్ ప్రాసెసింగ్ సదస్సు 2018
కోల్ కతా లో ఎంపెడా

**12**
సముద్ర చేపల ఉత్పత్తి
ప్రధానాంశాలు



**19**
పూతరాయ్‌లో ఆకీ బాధితుల
కోసం మినీ ఎగ్జిబిషన్




**20**
ఇంఫాల్ లో జరిగిన 105వ
ఇండియన్ సైన్స్ కాంగ్రెస్

**21**
ఎమ్మెల్సీ సర్టిఫికేషన్ కోసం పదిమంది
మత్స్యకారులను గుర్తించిన సంస్థ

**26**
వైవిధ్యం కోసం అవగాహనా
సదస్సు

**31**
నెల్లూరులోని ఎంపెడా శాటిలైట్ సెంటర్
లో రైతుల కోసం సదస్సు



**32**
ఆంధ్రప్రదేశ్ లో అంతరాష్ట్ర స్టడీ టూర్

**35**
సాధికార ఆక్వా
సాగు లోని విభిన్న పద్దతులను
అవలంభించేందుకు బిఎంపి విధానం

**36**
సముద్ర ఆహార ఉత్పత్తులపై
హెచ్.ఏ.సి.సి.పి.

# ఎంపెడా
సంపుటి 1/ సంచిక 4/ ఏప్రిల్ 2018, వార్తాలేఖ

**ఎడిటోరియల్ బోర్డు**

**శ్రీ.టి. దోలాశంకర్ ఐఓఎఫ్ఎస్**
డైరెక్టర్ (ఎం)

**శ్రీ.బి.శ్రీకుమార్**
సెక్రటరీ

**శ్రీమతి. ఆశా సి. పరమేశ్వరన్**
జాయింట్ డైరెక్టర్(క్యూ.సీ.)

**శ్రీ.పి. అనీల్ కుమార్**
జాయింట్ డైరెక్టర్ ( ఆక్వా)

**శ్రీ.కె.వి.ప్రేమ్ దేవ్**
డిప్యూటీ డైరెక్టర్ (ఎం.పి.)

**డాక్టర్. టి.ఆర్.గిబిన్ కుమార్**
డిప్యూటీ డైరెక్టర్ ( డిఇవి అండ్ ఏ&ఐ/సి)

**ఎడిటర్**
డాక్టర్. ఎం.కె.రామ్ మోహన్

**జాయింట్ డైరెక్టర్ (ఎం)**
అసిస్టెంట్ ఎడిటర్

**శ్రీమతి. కె.ఎమ్. దివ్య మోహనమ్**
సీనియర్ క్లర్క్

**ఎడిటోరియల్ సపోర్ట్**
బివరల్డ్ కార్పొరేట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
166, జవహార్ నగర్, కడవంత్ర కొచ్చి, కేరళం,
ఇండియా 682020, ఫోన్: 04842206666, 2205544
www.bworld.in, life@bworld.in

లేఅవుట్
**రాబి యాంబడి**




**ముద్రణ మరియు ప్రచురణ**
శ్రీ. బి.శ్రీకుమార్, సెక్రటరీ
ది మరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ అథారిటీ
(భారత ప్రభుత్వ వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ)
ఎంపడా, హౌస్, పనంపల్లి అవెన్యూ, కొచ్చి – 682036,
ఫోన్: : +91 484 2311979

**ప్రచురణ**
ఎంపెడా హౌస్, పనంపల్లి అవెన్యూ, కొచ్చి – 682036

**ముద్రణ**
ప్రింట్ ఎక్స్ ప్రెస్, 44/1469A, అశోకా రోడ్, కాలూర్ ,
కొచ్చి 682 017

## ఈ సంచికలో



**డాక్టర్. ఏ. జయతిలక్,**
ఐఏఎస్ ఛైర్మన్

**మిత్రులారా,**

బ్రసెల్స్ 2018లో ఇటీవల ముగిసిన ప్రపంచ సదస్సులో భారతీయ సముద్ర ఆహార ఉత్పత్తులను భారతీయ ప్రతినిధులతో పాటు, ఎంపెడా విజయవంతంగా ప్రదర్శించింది. భారత ప్రతినిధుల బృందం డిజి శాంటె అధికారులతో నవంబర్, 2017 FVO మిషన్ సందర్శించి చర్చలు జరిపింది. యాంటీబయాటిక్ అవశేషాలను లేకుండా ఉత్పత్తి మరియు ప్రాసెసింగ్ సాయిలో అమలు చేయాల్సిన అంశాలపై చర్చించారు. ఆక్వాకల్చర్ రొయ్యల్లో అవశేషాలను పరీక్షించడానికి, ప్రాసెసింగ్ యూనిట్లలోనే తగ్గించడానికి తీసుకోవాల్సినజాగ్రత్తలపై చర్చించారు.
అదే సమయంలో, ఎగుమతి ప్రక్రియ విధానంలో పరీక్షా విధానాలను పరిశీలించడానికి మరొక యురోపియన్ యూనియన్ ఆడిట్ బృందం భారతదేశాన్ని సందర్శించింది. ప్రాథమికంగా ఈ బృందం సంతృప్తి చెందింది. అయినప్పటికీ ఆందోళనలు పూర్తిగా తొలగిపోవడానికి తుది నివేదికల కోసం వేచి ఉండాల్సి ఉంటుంది.

వివిధ మార్కెట్ల నుండి నివేదికలు వస్తూనే ఉన్నాయి. దిగుమతిదారులు తమ ఆరర్‌లను పరిమితం చేయమని ఒత్తిడి చేస్తారు. ఇది సాగుసాయిలో సంబంధాలను ప్రభావితం చేస్తుంది. అయితే ఇదంతా తాత్కాలికమే. త్వరలోనే సాధారణ సితి నెలకొంటుందని భావిస్తున్నాను. రైతులకు ఖచ్చితంగా మేలు జరుగుతుంది. ప్రాసెసింగ్ మరియు దిగుమతిదారులకు కూడా న్యాయం జరుగుతుంది. ప్రత్యామ్నాయ జాతుల వాణిజ్యాన్ని ప్రచారం చేయడానికి మరియు పెంచడానికి చురుకైన అభివృద్ధి ప్రణాళికను తీసుకురావడం యొక్క ప్రాముఖ్యతను ఈ పరిసితి నొక్కి చెబుతుంది. వాణిజ్యపరంగా చాలా ముఖ్యమైన జాతులతో భారతదేశం సుసంపన్నంగా ఉంది. అన్ని పరిశోధనా సంసలు ముఖ్యమైన జాతుల ఫిన్ ఫిష్ మరియు షెల్ ఫిష్‌ల కోసం వాణిజ్యపరంగా ఆచరణీయమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడానికి మరియు పరిచయం చేయడానికి ముందుకు వస్తాయి.

ఎలాంటి పరిమితులు లేకుండా సముద్రంలో సీవీడ్స్ సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. మొత్తం 42 దేశాలు ఈ విషయంలో ముందున్నాయి. ఇందులో చైనా అన్నింటికంటే ముందుంది. ప్రధానంగా ఆహార ప్రయోజనం కోసం పండిస్తారు. కొరియా, జపాన్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, యుఎస్ఎ, చిలీ, నార్వే మొదలైన ఇతర ప్రధాన ఉత్పత్తిదారులుగా ఉన్నారు. మొత్తం 10 సముద్రపు వీడ్ ఉత్పత్తిలో టాప్ 10 దేశాలు 96% ఉత్పత్తి చేస్తున్నాయి. 60 సీవీడ్ జాతులు వాణిజ్యపరంగా ముఖ్యమైనవిగా గుర్తించబడినప్పటికీ, భారతీయ సీవీడ్ ఉత్పత్తి పరిమితంగానే జాతులను కలిగి ఉంది. ఇవి అడవి లేదా వ్యవసాయం నుండి సేకరించబడుతున్నాయి. ఫైటోకోలాయిడ్ క్యారేజీనన్ కోసం కప్పాఫికస్ జాతుల ఆధారంగానే వ్యవసాయం అధికంగా కేంద్రీకృతమై ఉంది. అగరాయిడ్స్ మరియు ఆలినిడు అడవి నుండి తక్కువ పరిమాణంలో వస్తున్నాయి. విభిన్న అవసరాలు తీర్చడం కోసం సీవీడ్ ఉత్పత్తిని విసరించడానికి దేశంలో అపారమైన అవకాశాలున్నాయి. మరియు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిఎమ్ఎఫ్ఆర్ఐ) మరియు సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిఎస్ఎంసిఆర్ఐ) వంటి సంసలతో కూడా ఈ సాంకేతికత అందుబాటులో ఉంది. ఇవన్నీ జరగాలంటే, ఆక్వాసాగులో వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, రాష్ట్రాలు సరైన భూమి మరియు నీటి లీజింగ్ విధానాలతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

ఎంపెడా మరియు ఆర్.జి.సి.ఎ., లతో సహా వివిధ హోదాల్లో భారతీయ మత్స్య రంగానికి డాక్టర్ ఇ. జి. సిలాస్ గారు శాస్త్రీయంగా మరియు విధానపరంగా ఎంతో సేవ చేశారు. ఇటీవల మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పిస్తున్నాను.

ధన్యవాదాలు

# వ్యాపార అంశాలపై చర్చించేందుకు రష్యా ఫెడరేషన్ లో పర్యటించిన భారత ప్రతినిధుల బృందం



రష్యన్ ఫెడరేషన్ పర్యటనలో డాక్టర్ ఎ.జయతిలక్ ఐఎఎస్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం సమావేశం

రష్యాకు భారత మత్స్య ఎగుమతులకు అవరోధాలుగా ఉన్న వాణిజ్య సమస్యలను పరిష్కరించడానికి ఎంపిఇడిఎ చైర్మన్ డాక్టర్ ఎ. జయతిలక్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం రష్యాలో పర్యటించింది. ఈ పర్యటనలో, ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీస్, ఫిషరీస్ అసోసియేషన్ మరియు ఇతర సంబంధిత ప్రభుత్వ విభాగాలతో పరస్పర చర్చలు జరిగాయి.

ఈ పర్యటన మార్చి 20 నుండి 23 వరకు జరిగింది. డాక్టర్ ఎ. జయతిలక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందంలో ఎంపిఇడిఎ డిప్యూటీ డైరెక్టర్ మిస్టర్ ఆర్కిమాన్ లాహిరి; జయబాలన్ జి, డిప్యూటీ డైరెక్టర్, EIA; మిస్టర్ ఎం. భగవత్, గాద్రే మెరైన్ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్, రత్నగిరి; మిస్టర్ ఎన్. ఎల్. వానిక్, మెసర్స్. ఆశా గంగా ఎక్స్పోర్ట్స్, వీరావాల్; మిస్టర్ ఎన్. వి. ఫోఫాండి, మెసర్స్. దీప్మల మెరైన్ ఎక్స్పోర్ట్స్, వీరావాల్; మిస్టర్ ఎన్. ఎల్. భెన్స్లా, మోసర్స్. సెయిల్ గంగా ఈయూ ఎగుమతులు, వీరావాల్; మిస్టర్ హెచ్. ఆర్. సోలంకి, మెసర్స్. కృష్ణ ఫ్రోజన్ ఫుడ్స్, DIU (U.T.); మిస్టర్ ఆర్. కె. చామాడియా, మెసర్స్. కె. ఆర్. సీఫుడ్స్ ప్రై. లిమిటెడ్, వీరావాల్; మిస్టర్ ఎ. పాటిల్, మెసర్స్. సోనియా ఫిషరీస్, ముంబై; మిస్టర్ డి. షా, మెసర్స్. కాసిల్ రాక్ ఫిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్, ముంబై; మిస్టర్ జె. రోహకలే, మెసర్స్. ఉల్కా సీఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాయ్గడ్; మిస్టర్ టి. పి. జగదీష్, మెసర్స్. జగదీష్ మెరైన్ ఎక్స్పోర్ట్స్, భీమవరం; మరియు మిస్టర్ వి. పుతుస్సేరిల్, మెసర్స్. బెల్ ఫుడ్స్, కొచ్చి. ఉన్నారు.

రష్యన్ ఫెడరేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో సమావేశం

మార్చి 20 న రష్యన్ ఫెడరేషన్లో అంతర్జాతీయ సహకార శాఖ డైరెక్టర్



రష్యన్ ఫెడరేషన్ పర్యటనలో డాక్టర్ ఎ.జయతిలక్ ఐఎఎస్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం సమావేశం

మిస్టర్ అలెగ్జాండర్ వి. కోపోక్వ్ నేతృత్వంలోని రష్యన్ ఫెడరేషన్ కు చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యులతో మరియు ది ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్యాలయంలో సీనియర్ నిపుణురాలు అయిన శ్రీమతి ఎలెనా గయాజోవాతో ఈ ప్రతినిధి బృందం చర్చలు జరిపింది.

షాంఘై సహకార ఒప్పందంలో భాగంగా పెట్టుబడులకు గల అవకాశాలను మరియూ కలిసి పనిచేసేందుకు గల అంశాలను మిస్టర్ అలెగ్జాండర్ గుర్తుచేశారు. భారత్‌తో సంబంధాలు ద్వైపాక్షికంగా మెరుగ్గా ఉన్నా.. వ్యాపార పరంగా ఇంకా మెరుగుపడాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. వ్యవసాయ మరియు మత్స్య రంగానికి రష్యాలో వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయన్నారు. సిసిఐ, ఆర్ఎఫ్ కింద 53,000 మంది సభ్యులతో 182 రిజిస్టర్డ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉన్నాయని ఆయన సమావేశంలో గుర్తు చేశారు.

ఎంపెడా చైర్మన్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇందులో భారతదేశం నుచి రష్యాకు కేవలం ఒక శాతం మాత్రమే సీఫుడ్ మాత్రమే ఎగుమతి అవుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఎఫ్ఎస్‌విపిఎస్ ఆమోదించిన 86 మంది ఎగుమతిదారుల సమస్యలను ఆయన ఇందులో గుర్తుచేశారు. ఇండియా ఇంటర్నేషనల్ సీఫుడ్ షోను సందర్శించాలని చైర్మన్ అక్కడి సభ్యులను ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఇతర ముఖ్యమైన అంశాలు కూడా చర్చించారు. బ్రిక్స్ దేశాల వ్యాపార మండలిలో ప్రతిపాదించిన పరస్పర చర్యలతో పాటు ఆహార భద్రత ధృవీకరణ పత్రాలు జారీ విషయంలో భారత్ – రష్యా అధికారుల మధ్య చర్చ జరగాలని సూచించారు. రష్యా ఇండియా బిజినెస్ కౌన్సిల్‌లో సీఫుడ్ సమస్యను తీసుకోవాలని నిర్ణయించారు. సి.సి.ఐ., ఆర్.ఎఫ్. మరియు ఎంపెడాలతో సీఫుడ్ పట్ల ఆసక్తిగల సభ్యుల జాబితాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నారు.

## రష్యాలోని అన్నీ ఫిషరీస్ ఎంటర్ప్రైజెస్, ఎంట్రప్రెన్యూర్స్ మరియు ఎక్స్ పోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడితో సమావేశం

పర్యటనలో భాగంగా మొదటి రోజు మధ్యాహ్నం వాణిజ్య ప్రతినిధి బృందం ఆల్–రష్యన్ అసోసియేషన్ ఆఫ్ ఫిషరీస్ ఎంటర్ప్రైజెస్, ఎంటర్‌ప్రెన్యూర్స్ మరియు ఎక్స్ పోర్టర్స్ అధ్యక్షుడు మిస్టర్ జర్మన్ జ్వెరెవ్‌తో సమావేశం అయి చర్చించారు. భారత రాయబార కార్యాలయంలో జరిగిన సమావేశానికి అధ్యుడికి ఎంపెడా చైర్మన్ స్వాగతం పలికారు మరియు భారత మత్స్య రంగం గురించి ఒక పరిచయం చేశారు. తదుపరి ఇండియా ఇంటర్నేషనల్ సీఫుడ్ షోను సందర్శించాలని అధ్యక్షుడిని ఆహ్వానించారు చైర్మన్. సమావేశంలో భారతీయ ఎగుమతిదారులు తమ వ్యాపార ప్రయోజనాలను అక్కడి వ్యాపారవర్గాలతో పంచుకున్నారు. చేపలు మరియు మత్స్య ఉత్పత్తులను భారతదేశానికి ఎగుమతి చేయాలని రష్యా అసోసియేషన్ అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బ్లూస్విమ్మింగ్ సముద్ర పీతలు గుర్తించి ప్రధానంగా ప్రస్తావించారు. రష్యాలో డిమాండ్ ఉండే భారతీయ ఉత్పత్తుల గురించి కూడా ఆయన వివరాలు

# మార్కెటింగ్ న్యూస్




రష్యన్ ఫెడరేషన్ పర్యటనలో డాక్టర్ ఎ.జయతిలక్ ఐఎఎస్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం సమావేశం

అడిగి తీసుకున్నారు. మాస్కో చాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీతో సమావేశం అదే రోజు సాయంత్రం ఎంపెడా ఛైర్మన్ నేతృత్వంలోని వాణిజ్య ప్రతినిధి బృందం వైస్ ప్రెసిడెంట్ శ్రీ సురేన్ ఓ. వర్దన్యన్ మరియు మాస్కో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వైస్ చైర్మన్ శ్రీ మనీష్ కుమార్ నేతృత్వంలోని బృందంతో చర్చలు జరిపారు. మాస్కో రీజియన్ లో 16000 ఆహార ఆధారిత కంపెనీలు ఉన్నాయి, నాలుగు విమానాశ్రయాలున్నాయి. 40% వాణిజ్యం ఇక్కడే జరుగుతోంది. రష్యన్ ఫెడరేషన్ జిడిపిలో 25% వాటాను కలిగి ఉంది. రష్యన్ యొక్క 33% శాస్త్రీయ పరిశోధనలను అందిస్తుంది. ఫుడ్ సిటీ అనే అతిపెద్ద ఆహార మార్కెట్‌ను కలిగి ఉంది.

మిస్టర్ సురేన్ ద్వైపాక్షిక సంబంధాల గురించి ప్రస్తావించారు, ఇరు దేశాల మధ్య వ్యాపార సంబంధాలు ఇంకా మెరుగుపడాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. రష్యాలో సీఫుడ్ ప్రమోషన్ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. ఇంటెలిజెన్స్, సర్టిఫికేషన్ మరియు కొనుగోలుదారుల పోర్ట్ ఫోలియోపై సేవలను అందించడానికి ఆయన ముందుకొచ్చారు.

మాస్కో సిసిఐ పెద్దలకు ఎంపెడా ఛైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఇంత తక్కువ సమయంలో మంచి సమావేశం ఏర్పాటుచేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. భారతదేశంలో మత్స్య వాణిజ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మార్చి 22 న కొనుగోలుదారులు– అమ్మకందారుల సమావేశం ప్రతిపాదించారు. మాస్కోలోని సిసిఐ సభ్యులను దీనికి ఆహ్వానించారు. అంతేకాదు వ్యాపారం సులభతరం చేయడానికి అవసరమైన కీలక వివరాలను పంచుకునేందుకు మాస్కోలోని సిసిఐ తీసుకుంటున్న విధానాలను స్వాగతించారు.

## మాస్కోలోని ఫుడ్ సిటీ సందర్శన



ఫుడ్ సిటీ, మాస్కోలో సీఫుడ్ ప్రదర్శన

పర్యటన యొక్క రెండవ రోజు, ఛైర్మన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మాస్కోలోని ఫుడ్ సిటీని సందర్శించింది.
మాస్కోలోని ఫుడ్ సిటీ నగర శివార్లలో ఉంది. మాస్కోలో తొలిసారిగా అగ్రో–క్లస్టర్‌గా దీనిని అభివృద్ధి చేశారు. హోల్ సేల్ మరియు కస్టమర్ మధ్య అనుసంధానంగా ఇది పనిచేస్తుంది. ఇక్కడకు వచ్చిన నిల్వలను నగరంలోని అవసరాలకు ఆహారాన్ని అందించడం దీని ప్రాథమిక లక్ష్యం. క్లయింట్ సపోర్ట్ డిపార్ట్మెంట్ మేనేజర్ మిస్ సిండియాకినా క్సేనియా ప్రతినిధి బృందానికి ఆతిథ్యం ఇచ్చారు.



రష్యన్ ఫెడరేషన్ పర్యటనలో డాక్టర్ ఎ.జయతిలక్ ఐఎఎస్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం సమావేశం

అంతేకాదు ఫుడ్ సిటీ గురించి పరిచయం చేశారు. ప్రతినిధి బృందం చేపల విభాగాన్ని సందర్శించేందుకు ఆమె ఏర్పాట్లు చేశారు.
ఫుడ్ సిటీ 124 ఎకరాల్లో విస్తరించి ఉంది. 3,46,527 చదరపు మీటర్లులో ఏర్పాటుచేశారు. షాపింగ్ కాంప్లెక్స్, 30,880 చదరపు అడుగుల కార్యాలయం, 3,00,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆధునిక గిడ్డంగులున్నాయి. 20,000 వాహనాలకు కావాల్సిన పార్కింగ్ సదుపాయం ఉంది. 6,000 ఇంటర్‌సెప్టివ్ పార్కింగ్ స్లాట్లు ఇచ్చారు. వ్యాపారనిమిత్తం వచ్చేవారి కోసం 656 గదులతో ఒక హోటల్ కూడా ఉంది.

మాంసం, పాడి, సెమీ ప్రాసెస్డ్ ఉత్పత్తులు, కిరాణా, పండ్లు మరియు కూరగాయలు, పొగాకు ఉత్పత్తులు, బేబీ ఫుడ్స్, ఓవర్‌ఆల్స్, మిఠాయి, చేపలు, రెడీమేడ్ మాంసం మరియు చేప ఉత్పత్తులు, బేకరీ ఉత్పత్తులు, మద్య పానీయాలు, పెంపుడు జంతువుల వస్తువులు, హోమ్ కెమికల్స్ మరియు పువ్వులు ఇలా 18 విభాగాలకు చెందిన ఉత్పత్తులు ఇక్కడ ఉన్నాయి.

ఫుడ్ సిటీలో చేప ఉత్పత్తులను రెండు విభాగాలుగా విభజించారు; ప్రధాన హాలులో ఒక ఇండోర్ విభాగం మరియు చిన్న వేర్వేరు స్టాల్స్ లో బయట మరొకటి ఉంచారు. ఇండోర్ విభాగంలో లైవ్ రకాలను తక్కువగానూ, చనిపోయిన రకాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే బయట యూనిట్ లో ప్రధానంగా లైవ్ ఫిష్ రకలను ప్రదర్శిస్తున్నారు. ఫ్రోజన్ ఫిష్ తక్కువగా ఉంటుంది. అన్ని రకాల ప్రాసెస్డ్ సీఫుడ్ ఇక్కడ ఉంది. ఫ్రోజన్, ఎండిన, లైవ్, ఉప్పు చేపలు కూడా ఉన్నాయి.

చేపల విభాగంలో 145 మందికి పైగా విక్రేతలు ఉన్నారని ప్రతినిధి బృందం తన పర్యటనలో గుర్తించింది. ఈ విభాగంలో రష్యన్ ఫిష్ కంపెనీ, సఖాలిన్ కేవియర్ హౌస్, అక్వా- హెరిటేజ్ ఆఫ్ యాంచెస్టర్స్. ఎమ్మార్పీ సోలోమోస్, జోర్కా, మిల్కా మరియు LLC విక్టోరియా వంటి వ్యాపారులు ఇక్కడ కీలకంగా ఉన్నారు.

ఇక్కడ ఫ్రోజన్ ఫుడ్ ఉత్పత్తులను క్వాలిటీ సర్టిఫికేట్, హెల్త్ సర్టిఫికెట్ అందిస్తున్నట్లు తెలుసుకున్నారు. ఉల్కా సీఫుడ్, కాసిల్ రాక్ సీఫుడ్స్ మరియు అబాద్ సీఫుడ్ సంస్థలకు చెందిన భారతీయ ఉత్పత్తులు కూడా ఇక్కడ ప్రదర్శనలో ఉన్నట్టు గుర్తించారు.

తాజా మరియు ఫ్రోజెన్ విభాగంలో పీతలు మరియు తిలాపియాతో దాదాపు 50% మార్కెట్ వాటా ఉన్నట్టు తెలుస్తోంది. ఇక బ్లాక్ టైగర్ కూడా మంచి డిమాండ్ ఉందని అర్థమైంది. అయితే ఇవన్నీ కూడా బంగ్లాదేశ్ నుండి సేకరించబడ్డాయి.

రష్యన్ బ్లూ స్విమ్మింగ్ జెయింట్ పీత లైవ్ అమ్మకాలు గణనీయంగా ఉన్నాయి. వీటికి మంచి డిమాండ్ ఉంది. ట్రౌట్ కూడా ప్రత్యేకమైన వాటాను కలిగి ఉంది. ముఖ్యంగా లైవ్ రూపంలో; ఫిల్లెట్లు.

రొయ్యల విభాగంలో రెండు వ్యత్యాసాలున్నాయి; ఉత్తర మరియు ఉష్ణమండలంగా విభజించిబడ్డాయి. రొయ్యలను ఫ్రెష్ ఫ్రోజెన్ మరియు బాయల్డ్ గా విక్రయిస్తున్నారు. ఫ్రోజెన్ రోయ్యలు చిన్నచిన్న ప్యాకులుగా, విడిగా బల్క్ రూపంలో అమ్ముతున్నారు. ఎంత



రష్యన్ ఫెడరేషన్ పర్యటనలో డాక్టర్ ఎ.జయతిలక్ ఐఎఎస్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం సమావేశం

పరిమాణంలో కావాలన్నా ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ప్రతినిధి బృందంలో భాగమైన భారతీయ ఎగుమతిదారులందరూ టోకు వ్యాపారులతో విస్తృతంగా చర్చలు జరిపారు. వారిని పరిచయం చేసుకోవడంతో పాటు వ్యాపారపరమైన అంశాలు కూడా చర్చించారు.

ఇక్కడ వివిధ దేశాలకు చెందిన స్టాల్స్ ఉన్నాయి. మన ప్రతినిధి బృందానికి ఆయా అవుట్‌లెట్‌లు కూడా చూపించారు. వియత్నాం, మాసిడోనియా, ఇజ్రాయెల్ మరియు ఇండోనేషియా దేశాలకు చెందిన షాపులు సందర్శించారు. వారినుంచి సమాచారం సేకరించారు. ఎగుమతిదారులు మరియు ఎంపెడా ఛైర్మన్ ఇండియన్ కూడా వారిని భారతీయ సీఫుడ్ కోసం ప్రత్యేకమైన అవుట్ లెట్ అవసరాన్ని తెలియజేశారు. దీని ద్వారా ఉత్పత్తులను ప్రదర్శించవచ్చని తెలిపారు. కనీసం 6 గంటలు సముద్రపు ఆహారాన్ని తాజాగా ఉంచడానికి ఉపయోగపడే అక్కడి షాపుల నుంచి థర్మో సంచులను సేకరించారు.

ఈ పర్యటనలో సరైన మార్గనిర్దేశం చేయడంతో పాటు, వివరాలను పంచుకున్నందుకు ఫుడ్ సిటీకి చెందిన అధికారికి ఎంపెడా ఛైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. అవుట్ లెట్ల ఏర్పాటుపై మరింత చర్చ జరగాల్సిన అవసరాన్ని వారిముందుంచారు.

ఫెడరల్ కస్టమ్స్ సర్వీస్ తో సమావేశం

అనంతరం, ప్రతినిధి బృందం ఫెడరల్ కస్టమ్స్ సర్వీస్ కస్టమ్స్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ హెడ్ మిస్టర్ సెర్గీ ఎ. కోనోవాలెంకో బృంద సభ్యులతో సమావేశమయ్యారు. ఫెడరల్ కస్టమ్స్ సర్వీస్ డిప్యూటీ హెడ్ మిస్టర్ ఎ. ఐ. రియాజనోవ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కస్టమ్స్ హెడ్ స్వాగతంతో సమావేశం ప్రారంభమైంది. భారత్‌తో, ముఖ్యంగా కస్టమ్స్ డిపార్ట్ మెంట్‌తో రష్యాకు ఉన్న మంచి సంబంధం గురించి ఆయన మాట్లాడారు. భారతదేశం సహకారం సంతోషంగా ఉందన్నారు.

ఒక తక్కువ వ్యవధి నోటీసుతో సమావేశానికి అంగీకరించినందుకు మరియు భారత ఎగుమతిదారులకు రష్యాతో వాణిజ్యంలో భాగంగా తలెత్తే సందేహాలను, సమస్యలను ప్రస్తావించినందుకు ఎంపెడా

## మార్కెటింగ్ న్యూస్

చైర్మన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.
ట్రేడ్ మాన్యువల్ ఇంగ్లీష్ మాన్యువల్ సిద్ధం చేయడం, మత్స్య ఉత్పత్తుల నమూనా మరియు పరీక్షల విధానాలు, గ్రీన్ ఛానల్ ఆవశ్యకత, పర్యవేక్షణ విధానం మరియు ప్రాధాన్యత వాణిజ్య ఒప్పందంపై చర్చించారు.

చర్చల్లో భాగంగా కొన్ని కీలక నిర్ణయాలు ముందుకొచ్చాయి. కస్టమ్స్ హెడ్ సర్టిఫికేట్ ఆఫ్ కంప్లైయన్స్, ఉత్పత్తి మార్కింగ్ మరియు రష్యాకు ఎగుమతి అయ్యే అన్నీ ఉత్పత్తుల నమూనాలు తప్పనిసరి అని తెలిసింది.

భారత ఎగుమతిదారులు రష్యాకు ఎగుమతి చేయడానికి ఉండే నిబంధనల కోసం రష్యన్ ఫెడరల్ కస్టమ్స్ వెబ్ సైట్ లేదా ఎరాసియా, ఎకనామిక్ కమిషన్ వెబ్ సైట్‌ను సంప్రదించాలని వారు సూచించారు.

రవాణా సంస్థలు ఫెడరల్ కస్టమ్స్ నిబంధనలను పాటించాలని ప్రతినిధి బృందానికి చెప్పారు. యురేషియా, ఎకనామిక్ కమిషన్ ప్రకారం, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగిల్ ప్రిఫరెన్షియల్ టారిఫ్ కేటాయించబడింది. ఇందులో ప్రాథమిక విధుల నుండి 75% ప్రాధాన్యత వ్యవసాయం మరియు మత్స్య ఉత్పత్తులకు కేటాయించబడుతుంది. ఏదేమైనా, సర్టిఫికేట్ ఆఫ్ ఆథెంటిసిటీతో పాటు సర్టిఫికేట్ ఆఫ్ క్వాలిటీ ఖచ్చితంగా ఉండాలి.

అభివృద్ధి దశలో ఉన్న గ్రీన్ కారిడార్ ప్రాజెక్ట్ గురించి కూడా ఆయన తెలియజేశారు. అధికారులు అధికారులకు చైర్మన్, ఎంపిఇడిఎ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం భారతదేశ మత్స్య వ్యాపారంలో ఒక కొత్త ప్రారంభమని చైర్మన్ అభివర్ణించారు.

### రష్యాలో భారత అంబాసిడార్ శ్రీ. పంకాజ్ సరన్ తో సమావేశం

మరుసటి రోజు హెచ్.ఇ. మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో రష్యన్ ఫెడరేషన్‌కు భారత రాయబారి శ్రీ పంకజ్



భారతీయ ఎగుమతిదారులకు మాస్కోలోని ఫుడ్ సిటీలో ప్రదర్శించిన సముద్రఆహార ఉత్పత్తుల గురించి వివరించారు.




రష్యన్ ఫెడరేషన్ పర్యటనలో డాక్టర్ ఎ.జయతిలక్ ఐఎఎస్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం సమావేశం



రష్యన్ ఫెడరేషన్ పర్యటనలో డాక్టర్ ఎ.జయతిలక్ ఐఎఎస్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం సమావేశం

శరణ్ ను ఛైర్మన్ కలుసుకున్నారు. ఈ సమావేశంలో మాస్కోలోని భారత రాయబార కార్యాలయం రెండవ కార్యదర్శి (వాణిజ్య) మిస్టర్ జార్జ్ థామస్ కూడా పాల్గొన్నారు. భారతీయ ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న వాణిజ్యపరమైన సమస్యలు, తనిఖీ, తిరస్కరణ మరియు ఎఫ్ఎస్‌విపిఎస్ అనుసరించే నాణ్యతా ప్రమాణాల గురించి డాక్టర్ జయతిలక్ రాయబారికి వివరించారు. కస్టమ్స్ మరియు సిసిఐ, ఆర్ఎఫ్ మరియు అంతకుముందు జరిగిన సమావేశాల గురించి వివరించారు. ఫుడ్ సిటీ సందర్శన మరియు అక్కడ భారతీయ అవుట్ లెట్ పెట్టేందుకు గల అవకాశాలపై చర్చించారు. భారతదేశం నుండి రష్యాతో ఉన్న వాణిజ్యంలో ఇబ్బందులపై రాయబారి ఆందోళనను వ్యక్తం చేశారు. అయితే సవాళ్లను అధిగమించడానికి భారత రాయబార కార్యాలయం నుండి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు రష్యా ఆతిథ్యం ఇస్తున్న వరల్డ్ ఫుడ్, మాస్కో మరియు సెయింట్ పీటర్స్ బర్గ్ ఎకనామిక్ ఫొరంలలో పాల్గొనాలని రాయబారి సూచించారు. తూర్పు ఎకనామిక్ ఫొరంలో భాగంగా రష్యాలో జరిగే భారత సిఇఓల సమావేశం ఏర్పాటు ప్రతిపాదనలు చేశారు.

ఫెడరల్ వెటర్నరీ మరియు ఫైటోసానిటరీ సర్వైలెన్స్ సర్వీసుతో సమావేశం అదే రోజు మధ్యాహ్నం, వాణిజ్య ప్రతినిధి బృందం హెడ్ ఇంటర్నేషనల్ అఫైర్స్, ఫెడరల్ వెటర్నరీ మరియు ఫైటోసానిటరీ సర్వైలెన్స్ సర్వీస్ (ఎఫ్ఎస్‌విపిఎస్) అసిస్టెంట్ మిస్టర్ వాసిలీ లావ్‌రోవ్స్కీ నేతృత్వంలోని బృందంతో సమావేశమయ్యారు.

ఇంత తక్కువ వ్యవధిలో ఇంతమంది సమావేశం నిర్వహించినందుకు ఎఫ్ఎస్‌విపిఎస్ అధికారులకు డాక్టర్ జయతిలక్ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిఇడిఎ పనిచేసే విధానాన్ని వారికి వివరించారు. రష్యన్ ఫెడరేషన్‌కు ఎగుమతి చేయడానికి ఆమోదించబడిన సౌకర్యాలను సమీక్షించడానికి భారతదేశానికి రావాలని ఎఫ్ఎస్‌విపిఎస్ అధికారులను ఆయన ఆహ్వానించారు.

రష్యన్ ఫెడరేషన్‌లో భారతీయ సీఫుడ్‌కు ఉన్న భారీ డిమాండును మిస్టర్ లావ్‌రోవ్స్కీ వివరించారు. వాణిజ్య సంబంధాలు పెరగడం కోసం రష్యన్ ఫెడరేషన్ (ఆర్ఎఫ్) నుంచి భారత్‌కు వచ్చే వాణిజ్య ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారు.

రష్యన్ ఫెడరేషన్ కి ఎగుమతి చేయబడిన మత్స్య ఉత్పత్తులకు నాణ్యత, నియంత్రణ విధానాన్ని వివరించారు. సరుకు అనుమతించిన తర్వాత వాటిపై నియంత్రణ ప్రారంభమవుతుంది. 3 నెలల పాటు అన్ని ఉత్పత్తుల నాణ్యతను పరీక్షిస్తారు. ఈ 3 నెలల కాలంలో నిబంధనలు విరుద్ధంగా ఉంటే సంబంధిత చర్యలు తీసుకోవాలని ఆయా దేశ

## మార్కెటింగ్ న్యూస్

అధికారులను సూచిస్తున్నట్టు తెలిపారు. సంబంధిత ఎగుమతిదారు నుండి మరింత దిగుమతి చేసుకోవటానికి తనిఖీ నివేదిక, పరీక్షలు మరియు పరీక్ష నివేదికలకు సంబంధించినసమాచారంతో సంబంధిత దేశ అధికారుల నుండి వ్రాతపూర్వక హామీ ఇవ్వాలి. ఎఫ్ఎస్‌విపిఎస్ ఫిర్యాదులు లేని ఎగుమతిదారులపై ఎలాంటి చర్యలు ఉండవు.

డాక్టర్ జయతిలక్ అందించిన వివరణాత్మక సమాచారం ఇచ్చారు. రష్యన్ ఫెడరేషన్ అనుసరిస్తున్న విధానం భారతదేశంలో అనుసరించిన పరీక్షా విధానం యొక్క ఏకరూపతను గుర్తుచేశారు. పరీక్షా విధానం గురించి మరింత అవగాహన కోసం ఎఫ్ఎస్‌విపిఎస్ అధికారులను భారతదేశానికి రమ్మని జయతిలక్ ఆహ్వానించారు. భారత రాయబార కార్యాలయం రెండవ కార్యదర్శి (వాణిజ్యం) మిస్టర్ జార్జ్ థామస్, భారతదేశంలో ఎఫ్ఎస్‌విపిఎస్ చేత గుర్తింపు పొందిన ఆహార పరీక్ష ప్రయోగశాల గురించి వివరించారు. మరియు మరిన్ని అనుమతుల కోసం మరోసారి సమీక్షించాలని అభ్యర్థించారు.

భారతదేశంతో నెలకొన్న మంచి సంబంధాలపై మిస్టర్ లావ్‌రోవ్స్కీ అనర్గళంగా మాట్లాడారు. ఎఫ్ఎస్‌విపిఎస్‌లో ఎప్పుడైనా చర్చల కోసం రావొచ్చని భారత రాయబార కార్యాలయ అధికారులను ఆహ్వానించాడు. కలప మరియు చేపల విభాగాల్లో రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని మరింతత పెంచాలని, మరియు వాణిజ్య సంబంధిత సమస్యలన్నింటినీ స్నేహపూర్వకంగా పరిష్కరించుకుందామన్నారు. ఎంపిఇడిఎ చైర్మన్ కృతజ్ఞతతో సమావేశం ముగిసింది.
హోటల్ రాడిసన్, స్లావియన్స్కాయాలో కొనుగోలుదారు-విక్రేతల సమావేశం మధ్యాహ్నం తరువాత ఎంపెడా ఏర్పాటుచేసిన కొనుగోలుదారు అమ్మకందారుల సమావేశం జరిగింది. డాక్టర్. జయతిలక్ దీనికి హాజరయ్యారు. ఈ సమావేశానికి మాస్కో, సిసిఐ నుండి 11 మంది దిగుమతిదారులు పాల్గొన్నారు.

ఎంపెడా డిప్యూటీ డైరెక్టర్ మిస్టర్ అర్కిమాన్ లాహిరి గారి "ఇండియా సీఫుడ్ ట్రేడ్ విత్ రష్యా" అనే చిన్న ప్రదర్శనతో ఈ సమావేశం ప్రారంభమైంది. ప్రదర్శన సందర్భంగా, భారతదేశం నుండి రష్యన్ ఫెడరేషన్ మధ్య మత్స్య ఉత్పత్తుల వాణిజ్యానికి సంబంధించిన అన్ని వాస్తవాలు మరియు గణాంకాలను ఆయన వివరించారు. కొనుగోలుదారు అమ్మకందారుల సమావేశంలో పాల్గొన్న భారతీయ ఎగుమతిదారులందరినీ ఆయన పరిచయం చేశారు. మరియు సమావేశంలో పాల్గొన్న రష్యన్ దిగుమతిదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశానికి రష్యా దిగుమతిదారులందరినీ ఎంపెడా ఛైర్మన్ స్వాగతం పలికారు. పరస్పర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వాణిజ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

ఎగుమతిదారులు మరియు దిగుమతిదారులు ఒకరితో ఒకరు వ్యక్తిగతంగా సంభాషించారు. సమావేశం జరిగిన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి సమావేశాలు మరిని జరగాల్సిన అవసరాన్ని వారు గుర్తుచేశారు.

రష్యన్ దిగుమతిదారులు M / s. ఉఫ్రొన్వోల్ట్ LLC, M / s. అల్ట్రా ఫిష్ గ్రూప్, M / s. స్కై ఫిష్ LLC, M / s. రెస్‌ఫుడ్ ట్రేడింగ్ కంపెనీ, మె. JSC రస్కాయి రిబ్నయా కంపానియా రస్ ఫిష్ మరియు M / s. LLC లా మేరీ మరియు బెల్గొరోడ్ ప్రాంత ప్రతినిధులు M / s. మాగ్నమ్ LLC, M / s. ఈస్ట్ సీఫుడ్ LLC, M / s. డెల్ఫుడ్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మిషన్, కౌన్సెలర్, ఎకనామిక్ అండ్ కమర్షియల్ వింగ్ మరియు సెకండ్ సెక్రటరీ (కామర్స్), భారత ఎంబసీ డిప్యూటీ చీఫ్ తో సమావేశం

చివరి రోజు, డాక్టర్ జయతిలక్ గారు భారత రాయబార కార్యాలయంలో మిషన్ (డిసిఎం) డిప్యూటీ చీఫ్ శ్రీ జి. బాలసుబ్రమణియన్, ఎకనామిక్ అండ్ కమర్షియల్ వింగ్ హెడ్ కౌన్సిలర్ శ్రీ ఇన్బాసేకర్ ఎస్ మరియు రెండవ కార్యదర్శి (వాణిజ్య) మిస్టర్ జార్జ్ థామస్ ను కలిశారు.

వివిధ విభాగాల ప్రతినిధుల సమావేశాలు వాటి ఫలితాలపై డీసీఎం, కౌన్సిలర్‌లతో చర్చించారు. ఎంపెడా చైర్మన్ సముద్ర ఆహార వాణిజ్యానికి సంబంధించిన సమస్యలపై భారత రాయబార కార్యాలయం అందిస్తున్న సహకారం గుర్తుచేసి మరింత సాయం అందించాలని కోరారు.

రష్యా ఫెడరేషన్ లో చేపల దినోత్సవం సందర్భంగా పలుకార్యక్రమాలు జరిగాయి. గురువారం భారత సముద్ర ఆహార ఉత్పత్తులకు ప్రాచుర్యం పెంచడానికి గల అవకాశాలపై సమాలోచనలు జరిగాయి. భారతీయ సముద్ర ఆహారం ఉత్పత్తుల వైపు రష్యన్ ప్రజలను ఆకర్షించడానికి నాణ్యతపై జపనీస్ మోడల్ అమలు చేయాలని డి.సి.ఎమ్. సలహా ఇచ్చింది. ప్రతినిధి పర్యటనను విజయవంతం చేసినందుకు భారత రాయబార కార్యాలయ సిబ్బందికి ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. రెండవ కార్యదర్శి (వాణిజ్య) మిస్టర్ జార్జ్ థామస్ ప్రత్యేక చొరవతో అన్ని సమావేశాలను షెడ్యూల్ చేయడానికి వీలుపడింది. కొనుగోలుదారు అమ్మకందారుల సమావేశాన్ని విజయవంతం చేయగలిగారు. థామస్ తీసుకున్న ప్రత్యేక ప్రయత్నాలను ఆయన ప్రస్తుతించారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ కాన్‌క్లేవ్ 2018 కోల్ కొతాలో ఎంపెడా




ఆహారభద్రత, సుస్థిర సాగు అంశంపై జరిగిన సాంకేతిక సదస్సులో మోడరేటర్లు మరియు ప్యానలిస్టులు

మార్చి 24న కోల్‌కతాలోని తూర్పు ప్రాంతమైన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), ఐటిసి సోనార్ నిర్వహించిన ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఒకరోజు సదస్సు నిర్వహించారు. దీనికి ఎంపెడాను ఆహ్వానించారు. ఆహారంలో సేఫ్టీ మరియు సస్టైనబులిటీ విభాగంలో జరిగిన టెక్నికల్ సెషన్ లో ప్రసంగించడానికి ఎంపెడాను ఆహ్వానించారు.

పశ్చిమబెంగాల్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ & హార్టికల్చర్ మంత్రి అబ్దుల్ రెజాక్ మొల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సదస్సు– 2018 ను ప్రారంభించారు. ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ. చైర్మన్ శ్రీ ఆశిష్ బహుగుణ IAS గౌరవ అతిథిగా పాల్గొన్నారు. మిస్టర్ బి సుమంత్, చైర్మన్, సిఐఐ ఈస్టర్న్ రీజియన్; ప్రదీప్ కుమార్ మజుందార్, వ్యవసాయం & అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి సలహాదారు పాల్గొన్నారు. ప్రారంభ సమావేశంలో సిఐఐ & అన్మోల్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ అమిత్ సరోగి సహా పలువురు ఇందులో వక్తులుగా పాల్గొన్నారు.

రాష్ట్రంలో వ్యవసాయ రంగం ప్రస్తుత స్థితిని మజుందార్ సదస్సులో నివేదించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బియ్యం, పండ్లు మరియు కూరగాయలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్నట్టు తెలిపిన ఆయన రాష్ట్రంలో వివిధ రంగాల అభివృద్ధికి అమలు చేస్తున్న విధానాలను, మరియు ప్రణాళికలు తన ప్రసంగంలో వివరించారు.

టెస్టింగ్ సెంటర్స్, సదుపాయాలు, వేడి నీటి ప్లాంట్లు, రైతులకు ఆధునిక స్ప్రింకర్లను అందించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. యూరోపియన్ మార్కెట్‌కు లిచీ ఉత్పత్తిలోని అపారమైన ఎగుమతి అవకాశాలను ఆయన సూచించారు.

ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ లోని వివిధ అంశాలను సదస్సులో చర్చించబడాయి ప్రస్తుతం, వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు ఎపెడా సేంద్రీయ ఆహార ఉత్పత్తికి ప్రత్యేక మార్గదర్శకాలను కలిగి ఉన్నాయి. సేంద్రీయ ఆహార ఉత్పత్తికి సమగ్ర విధానం యొక్క అవసరాన్ని పునరుద్ఘాటించారు ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ., చైర్మన్ ఆసిష్ బహుగుణ. బాగస్వామ్యదారుల నుండి అభిప్రాయాలను కోరేందుకు ఈ విషయంలో ముసాయిదా మారదర్శకాలను ప్రజల ముందు ఉంచినట్టు తెలిపారు. సదస్సు ప్రారంభోత్సవం అనంతరం టెక్నికల్ సెషన్ మొదలైంది. మొదటి సెషన్ లో అనుసంధానం సులభతరంపై చర్చించడం జరిగింది. మిస్టర్ సుమంత్, చైర్మన్ సిఐఐ (ఇఆర్) మోడరేటర్ గా వ్యవహరించారు. ప్యానెలిస్టులుగా మిస్టర్ అల్బిందర్ ధిండ్సా, సహ వ్యవస్థాపకుడు, గ్రోఫర్స్; మిస్టర్ హరీష్ శర్మ, హెడ్– స్పైసెస్, డ్రై ఫ్రూట్స్ అండ్ ఆర్గానిక్స్, ఆదిత్య బిర్లా రిటైల్ లిమిటెడ్ .; మిస్టర్ సోమనాథ్ ఛటర్జీ, హెడ్– ప్రొక్యూర్మెంట్ లాజిస్టిక్స్, ఐటిసి లిమిటెడ్ (ఫుడ్ డివిజన్); మిస్టర్ ఆశిష్ టిబ్రెవాల్, రీజినల్ బిజినెస్ హెడ్, బిగ్ బేకెట్ మరియు మిస్టర్ పంకజ్ మీనా, బిజినెస్ హెడ్, గోధుమ ఉత్పత్తులు, అదానీ విల్మార్ లిమిటెడ్ సహా పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. రెండవ సెషన్ ఆహార భద్రత మరియు సుస్థిరతపై జరిగింది. మిస్టర్ ఆర్. కె. మొండల్, డిప్యూటీ జనరల్ మేనేజర్, APEDA; శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్, బ్లూసార్ ఇండియా; EIA అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ పీర్ మహ్మద్ మరియు కోల్‌కతాలోని ప్రాంతీయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎస్. పాల్గొన్నారు. సీఫుడ్ సేఫ్టీ అండ్ సస్టైనబిలిటీపై సమస్యలు, ఎంపెడా అనుసరించిన చర్యలు మరియు రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన విధానాలను ఇందులో చర్చించారు. బిజినెస్ టు బిజినెస్ తో సదస్సు ముగిసింది (బి 2 బి) మరియు ఫార్మర్ టు బిజినెస్ (ఎఫ్ 2 బి) సెషన్లు.




ఆహార భద్రత మరియు సుస్థిరతపై సాంకేతిక సమావేశంలో మిస్టర్ ఎస్ ఎస్ షాజీ ప్రసంగం.

# మార్చి 2018 లో భారతదేశంలోని ఎంపిక చేసిన హార్బర్లలో సముద్ర చేపల ఉత్పత్తి ముఖ్యాంశాలు

అటాను రే, అఫ్సాల్ వి.వి., నీతు ఎన్. జె. మరియు జాయిస్ వి. థామస్

నెట్ ఫిష్ - ఎంపెడా

## పరిచయం

భారతదేశం యొక్క తూర్పు మరియు పశ్చిమ తీరాలలోని ప్రధాన ఫిషింగ్ హార్బర్ల వద్ద పడవల రాక మరియు చేపల ఉత్పత్తి సమాచారం ఎంపెడా క్యాచ్ సర్టిఫికేషన్ వ్యవస్థలో భాగంగా నెట్ ఫిష్ రికార్డ్ చేస్తోంది. దేశంలోని 9 తీర రాష్ట్రాల నుండి 47 ప్రధాన నౌకాశ్రయాలు మరియు ల్యాండింగ్ కేంద్రాలలో (టేబుల్ 1) బోట్ల రాక మరియు చేపల ఉత్పత్తి రికార్డ్ చేయడం జరిగింది. భారత తీరం వెంబడి సముద్ర చేపల ఉత్పత్తిని నెట్ ఫిష్ పర్యవేక్షిస్తుంది. సేకరించిన డేటా ఎంఎస్ ఆఫీస్ (ఎక్సెల్) ఉపయోగించి ల్యాండింగ్ మరియు జాతుల వారీగా, రాష్ట్రాల వారీగా, ప్రాంతాల వారీగా మరియు హార్బర్ల వారీగా అంచనా వేయడానికి ప్రక్రియ చేపడుతుంది. ఈ నివేదిక మార్చి 2018లో భారతదేశంలోని ప్రధాన నౌకాశ్రయాలలో సముద్ర చేపల ఉత్పత్తి వివరాలు.

పట్టిక 1. గణాంకాల సేకరణ కోసం ఎంపిక చేసిన హార్బర్లు మరియు ల్యాండింగ్ సెంటర్లు

| క్రమ సంఖ్య | రాష్ట్రం | ఫిషింగ్ హార్బర్ |
|---|---|---|
| 1 | కేరళ | బేపోర్ |
| 2 | | పుతియప్ప |
| 3 | | తొప్పంపాడి |
| 4 | | మునంబమ్ |
| 5 | | శక్తికులంగార |
| 6 | | తొట్టపల్లి |
| 7 | | కాయకులం |
| 8 | | విజిమ్ |
| 9 | కర్ణాటక | మాంగళూర్ |
| 10 | | మాల్పే |
| 11 | | గంగోలి |
| 12 | | తాద్రి |
| 13 | | కార్వార్ |
| 14 | | హోన్నవార్ |
| 15 | మహారాష్ట్ర | హార్నె |
| 16 | | న్యూ ఫెర్రీ వార్ఫ్ |
| 17 | | రత్నగిరి (మిర్కార్వాడ) |
| 18 | గుజరాత్ | శాసన్ డాక్ |
| 19 | | వీరావల్ |
| 20 | | పోరుబందర్ |
| 21 | | మాంగ్రోల్ |
| 22 | పశ్చిమబెంగాల్ | దిగా (సంకర్పూర్) |
| 23 | | దేశ్ ప్రాణ్ |
| 24 | | నాంఖానా |
| 25 | | సుల్తాన్ పూర్ |
| 26 | | కాక్ ద్వీప్ |
| 27 | | రాయ్ డిగి |
| 28 | ఒడిషా | పారాదీప్ |
| 29 | | బలరాంగాడి |
| 30 | | బహాబాలా పూర్ |
| 31 | | ధామరా |
| 32 | ఆంధ్రప్రదేశ్ | కాకినాడ |
| 33 | | మచిలీపట్నం |
| 34 | | నిజాంపట్నం |
| 35 | | విశాఖపట్నం |
| 36 | తమిళనాడు | చెన్నై |
| 37 | | పెరియార్ |
| 38 | | నాగపట్టణం |
| 39 | | ట్యూటికార్న్ |
| 40 | | కడలూర్ |
| 41 | | మండపం |
| 42 | | కోల్ కేల్ |
| 43 | | పాండిచ్చేరి |
| 44 | | కరైకల్ |
| 45 | | చిన్నముట్టం |
| 46 | గోవా | కట్ బోనా |
| 47 | | మాలిమ్ |

## ఫిష్ లాండింగ్ పై మూల్యాంకనం

47 ల్యాండింగ్ హార్బర్ల నుండి మార్చి 2018 లో మొత్తం 62203.72 టన్నుల సముద్ర మత్స్య ఉత్పత్తి నమోదు అయింది. ఇందులో గరిష్టంగా 24254.18 టన్నుల (39%) వాటాతో పెలాజిక్ ఫిన్‌ఫిష్ వనరుల నుండి వచ్చింది. తరువాత డెమెర్సల్ ఫిన్‌ఫిష్‌లు మరియు షెల్ఫిష్ వనరుల ద్వారా 20134.22 టన్నులు (32%) మరియు 17815.32 టన్నులు (29%) వరుసగా ఉన్నాయి. (పట్టిక 1).

మొత్తం మీద, ఈ నెలలో 114 సముద్ర మత్స్య ఉత్పత్తులున్నాయి. వీటిలో మొదటి ఐదు వరసగా స్క్విడ్, జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్, ఇండియన్ మాకెరెల్, రిబ్బన్ ఫిష్ మరియు కటిల్ ఫిష్ (పట్టిక 2) ఉన్నాయి. ఈ 5 ఉత్పత్తులు 38% వాటా కలిగిఉన్నాయి. ట్యూనా, క్రోకర్, లిజార్డ్ ఫిష్ మరియు ఇండియన్ ఆయిల్ సార్డిన్ ఇతర ప్రధాన ఉత్పత్తులు ఒక్కొక్కటి 2000 టన్నుల ఉత్పత్తి నమోదుచేశాయి. ఈ నెలలో కనీసం ల్యాండింగ్ చేసిన జాతులు ఇండియన్ థ్రెడ్ చేపలు కేవలం 0.10 టన్నుల వాటా మాత్రమే కలిగి ఉన్నాయి.

మార్చి 2018లో నమోదు చేయబడిన వివిధ మత్స్య సంపద పరిమాణం టేబుల్ 2 లో వర్గాల వారీగా ఇవ్వబడింది. ఇండియన్ మాకేరెల్, రిబ్బన్ ఫిష్ మరియు ట్యూనా పెలాజిక్ ఫిన్ ఫిష్ రకాలున్నాయి, ఇవి అత్యధిక ల్యాండింగ్ నమోదు చేశాయి. అయితే డీమెర్సల్ ఫిన్ ఫిష్ ల విషయంలో, జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్, క్రోకర్స్ మరియు బల్లి చేప. స్క్విడ్, కటిల్ ఫిష్ మరియు ఆక్టోపస్‌లతో కూడిన మొలస్కాన్ స్టాక్ షెల్ఫిష్ ల్యాండింగ్‌లో 58% మరియు మిగిలిన 42% క్రస్టేసియన్లు. క్రస్టేసియన్లలో, పెనాయిడ్ రొయ్యలు ప్రధానమైనవి. ఇందులో కరికడి రొయ్యలలో అత్యధిక వాటా ఉంది (1431.35 టన్నులు).




పట్టిక 1. మార్చి 2018లో వివిధ మత్స్య ఉత్పత్తుల వారీగా ల్యాండింగ్




పట్టిక 2. మార్చి 2018లో వివిధ మత్స్య ఉత్పత్తుల వారీగా ల్యాండింగ్

పట్టిక 2. మార్చి 2018లో విభాగాల వారీగా విభిన్న మత్స్య ఉత్పత్తుల రకాల ల్యాండింగ్స్

| చేపల ఉత్పత్తి రకం | టన్నుల్లో ఉత్పత్తి | %లో మొత్తం |
|---|---|---|
| పెలాజిక్ ఫిన్‌ఫిష్ | | |
| ఇండియన్ మాకెరెల్ | 5049.11 | 8.12 |
| రిబ్బన్ ఫిష్ | 4061.06 | 6.53 |
| ట్యూనా | 3549.89 | 5.71 |
| ఇండియన్ సార్డైన్ | 2254.56 | 3.62 |
| యాంకోవిస్ | 2067.72 | 3.32 |
| స్కాడ్స్ | 1359.45 | 2.19 |
| సీర్ ఫిష్ | 1323.97 | 2.13 |
| బారకుడా | 1235.82 | 1.99 |
| హార్స్ మాకరెల్ | 723.03 | 1.16 |
| డాల్ఫిన్ ఫిష్ | 579.88 | 0.93 |
| లెస్సర్ సార్డైన్ | 398.05 | 0.64 |
| బాంబే డక్ | 325.33 | 0.52 |
| లెదర్ జాకెట్ | 255.55 | 0.41 |
| ట్రివేలీ | 229.38 | 0.37 |
| | | |

| | | |
|---|---|---|
| ఓరియంటల్ బానిటో | 158.70 | 0.26 |
| సెయిల్ ఫిష్ | 116.27 | 0.19 |
| మార్లిన్స్ | 84.56 | 0.14 |
| హెర్రింగ్స్ | 80.19 | 0.13 |
| ముల్లెట్ | 78.59 | 0.13 |
| నీడిల్ ఫిష్ | 64.12 | 0.10 |
| క్వీన్ ఫిష్ | 53.97 | 0.09 |
| హిల్సా | 48.00 | 0.08 |
| కోబియా | 41.27 | 0.07 |
| సీ బ్యాస్ | 38.18 | 0.06 |
| ఇండియన్ సాల్మన్ | 29.33 | 0.05 |
| ఫ్లాట్ నీడిల్ ఫిష్ | 26.89 | 0.04 |
| ఇండియన్ ఇలిశా | 13.88 | 0.02 |
| సిల్వర్ సిలాగో | 7.40 | 0.01 |
| ఇండియన్ థ్రెడ్ ఫిష్ | 0.10 | 0.00 |
| | | |
| మొత్తం | 24254.18 | 38.99 |
| | | |
| డెమెర్సల్ ఫిన్‌ఫిష్ | | |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 5644.60 | 9.07 |
| క్రాకర్స్ | 2753.86 | 4.43 |
| లిజార్డ్ ఫిష్ | 2479.15 | 3.99 |
| బుల్స్ ఐ | 2151.36 | 3.46 |
| సోల్ ఫిష్ | 1821.95 | 2.93 |
| క్యాట్ ఫిష్ | 1452.54 | 2.34 |
| స్నాపర్ | 1112.80 | 1.79 |
| మూన్ ఫిష్ | 1003.01 | 1.61 |
| రీఫ్ కాడ్స్ | 570.08 | 0.92 |
| పాంఫ్రెట్స్ | 447.24 | 0.72 |
| పోనీ ఫిష్ | 233.87 | 0.38 |
| గోట్ ఫిష్ | 145.17 | 0.23 |
| ఈల్ | 139.70 | 0.22 |

| | | |
|---|---|---|
| రేస్ | 115.30 | 0.19 |
| ఎంపరర్ బ్రీమ్ | 16.31 | 0.03 |
| గోల్ | 11.85 | 0.02 |
| ఇండియన్ హాలిబుట్ | 11.42 | 0.02 |
| ప్యారెట్ ఫిష్ | 5.10 | 0.01 |
| విప్ ఫిన్ సిల్వర్ బిడ్డీ | 3.70 | 0.01 |
| పెర్చ్ | 3.08 | 0.00 |
| బ్లాక్ టిప్ షార్క్స్ | 2.70 | 0.00 |
| పెర్చ్ లెట్ | 2.27 | 0.00 |
| ఫైల్ ఫిష్ | 1.50 | 0.00 |
| యల్లో ఫిన్ సీ బ్రీమ్ | 1.45 | 0.00 |
| స్పైన్ ఫుట్ | 1.40 | 0.00 |
| బ్యాట్ ఫిష్ | 1.27 | 0.00 |
| పిగ్మీ డెవిల్ | 1.20 | 0.00 |
| సిఖిల్ ఫిష్ | 0.36 | 0.00 |
| మొత్తం | 20134.22 | 32.37 |
| షెల్ఫిష్ క్రస్టేషియన్స్ | | |
| పినెయిడ్ రోయ్యలు | 6678.36 | 10.74 |
| నాన్ పినెయిడ్ రోయ్యలు | 113.20 | 0.18 |
| సీ క్రాబ్ | 722.40 | 1.16 |
| మడ్ క్రాబ్ | 14.32 | 0.02 |
| లాబ్ స్టర్స్ | 9.77 | 0.02 |
| మొత్తం | 7538.04 | 12.12 |
| క్రస్టేషియన్స్ | | |
| మొలిస్క్స్ | | |
| స్క్విడ్ | 5922.28 | 9.52 |
| కటిల్ ఫిష్ | 3145.99 | 5.06 |
| ఆక్టోపస్ | 1202.11 | 1.93 |
| క్లామ్ | 6.90 | 0.01 |
| మొత్తం మొలిస్క్స్ | 10277.28 | 16.52 |
| మొత్తం షెల్ఫిష్ | 17815.32 | 28.64 |
| గ్రాండ్ టోటల్ | 62203.72 | 100.00 |

## ప్రాంతాలవారీగా చేపల ఉత్పత్తి

నాలుగు రీజియన్లలో, కేరళ, కర్ణాటక మరియు గోవాలో ఎంపిక చేసిన 16 హార్బర్లలో నైరుతి తీరం ఈ నెలలో గరిష్ఠ ఉత్పత్తిని నమోదు చేసింది. 28775.03 టన్నుల ఉత్పత్తి సాధించింది. (46%).

దీని తరువాత నార్త్ వెస్ట్ తీరం, మహారాష్ట్ర మరియు గుజరాత్ తీరంలో 7 హార్బర్లలున్నాయి. ఇక్కడ 23569.26 టన్నుల (38%) మత్స్య సంపద నమోదు అయింది. వెస్ట్ కోస్ట్ జోన్ల నుండి ల్యాండింగ్ మొత్తం ఉత్పత్తిలో 84% (పట్టిక. 3) గా ఉంది.

ఆగ్నేయ తీరంలో (తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని 14 నౌకాశ్రయాలున్నాయి) ఈ కాలంలో మొత్తం 5371.49 టన్నుల మెరైన్ ఉత్పత్తి సాధించాయి. (మొత్తం క్యాచ్‌లో 9%) అయితే ఈశాన్య ప్రాంతంలో 10 ఉన్నాయి ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్‌లోని ఎంపికచేసిన హార్బర్లలో 4487.94 టన్నుల (7%) కనిష్ఠ పరిమాణాన్ని నమోదు చేశాయి.

సౌత్ వెస్ట్ మరియు నార్త్ వెస్ట్ జోన్లలో పెలాజిక్ ఫిన్‌ఫిష్‌లు ల్యాండింగ్‌లో ఆధిపత్యం చెలాయించగా, నార్త్ వెస్ట్ లో ఉత్పత్తిలో డెమెర్సల్ ఫిన్‌ఫిష్ అధికంగా ఉన్నాయి. సౌత్ ఈస్ట్ లో షెల్ఫిష్ ల్యాండింగ్ ఇతర 2 జాతుల కంటే ఎక్కువగా ఉంది (Fig. 4).

ప్రతి ప్రాంతంలోని ల్యాండింగ్ కు ప్రధానంగా దోహదపడిన ఐదు ప్రధాన మత్స్య వస్తువులు టేబుల్ 3 లో ఇవ్వబడ్డాయి.

పట్టిక 3. మార్చి 2018 లో ప్రతి ప్రాంతంలో ప్రధాన ఉత్పత్తిగా ఉన్నాయి.




Fig. 3. Region-wise landings recorded during March 2018




చిత్రం.4. వివిధ ప్రాంతాల్లో వివిధ కేటగిరీల్లో లభించిన మత్స్య సంపద మొత్తం (టన్నుల్లో)

పట్టిక 3. మార్చి 2018లో ప్రాంతాలవారీగా ప్రతీ ప్రాంతంలో ఉత్పత్తి

| ఉత్పత్తి | టన్నుల్లో పరిమాణం | రీజియన్ లో మొత్తం ఉత్పత్తి% |
|---|---|---|
| నైరుతి | | |
| ఇండియన్ మాకెరెల్ | 3589.83 | 12.48 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 2914.72 | 10.13 |
| స్క్విడ్ | 1930.05 | 6.71 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 1833.21 | 6.37 |
| లిజార్డ్ ఫిష్ | 1646.61 | 5.72 |
| వాయువ్యం | | |
| స్క్విడ్ | 3477.11 | 14.75 |
| రిబ్బన్ ఫిష్ | 3239.15 | 13.74 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 2559.59 | 10.86 |

| | | |
|---|---|---|
| కటిల్ ఫిష్<br>కాకర్స్ | 1264.90<br>1245.61 | 5.37<br>5.28 |
| ఆగ్నేయం | | |
| | | |
| ట్యూనా | 904.76 | 16.84 |
| కటిల్ ఫిష్ | 541.51 | 10.08 |
| బ్రౌన్ రొయ్యలు | 358.56 | 6.68 |
| స్క్విడ్ | 324.21 | 6.04 |
| వైట్ ప్రాన్ | 311.54 | 5.80 |
| ఈశాన్యం | | |
| క్రాకర్స్ | 692.39 | 15.43 |
| సముద్ర రొయ్యలు ( కారిక్కడి) | 457.463 | 10.19 |
| రిబ్బన్ ఫిష్ | 266.799 | 5.94 |
| ఇండియన ఆయిల్ సార్డైన్<br>బాంబే డాక్ | 255.884<br>218.640 | 5.70<br>4.87 |

# రాష్ట్రాల వారీగా ఉత్పత్తి

భారతదేశంలోని ప్రధాన భూభాగంలోని 9 సముద్ర రాష్ట్రాలలో, గుజరాత్ ఈ నెలలో గరిష్ట సముద్ర చేపల ఉత్పత్తిని నమోదు చేసింది. ఇది 17440.24 టన్నులుగా ఉంది. మొత్తం క్యాచ్‌లో 28% కంటే ఎక్కువ(Fig. 5). 16467.64 టన్నుల (26%) పరిమాణంతో కేరళ తరువాతి స్థానంలో ఉంది. 7837.79 టన్నులు (12% కంటే ఎక్కువ) ల్యాండింగ్‌తో కర్ణాటక మూడవ స్థానంలో నిలిచింది. పశ్చిమ తీరప్రాంత రాష్ట్రాలన్నీ ప్రతి తూర్పు తీర రాష్ట్రాల నుండి నమోదైన ఉత్పత్తి కంటే ఎక్కువగా ఉన్నాయి. తూర్పు తీరంలో, అత్యధికంగా ల్యాండింగ్ తమిళనాడు నుండి నమోదైంది. ఇది 2996.27 టన్నుల (సుమారు 5%). ఈ నెలలో తక్కువ ఉత్పత్తి చేసిన రాష్ట్రం ఒడిశా. ఇక్కడ కేవలం 1897.21 టన్నుల సముద్ర చేపల ఉత్పత్తి మాత్రమే నమోదైంది.




చిత్రం.5. మార్చి2018లో రాష్ట్రాలవారీగా లభించిన మత్స్యసంపద (టన్నుల్లో)

మార్చి 2018 లో ప్రతి రాష్ట్రంలో ఉత్పత్తికి గణనీయంగా దోహదపడిన ప్రధాన ఐదు మత్స్య ఉత్పత్తుల వివరాలు టేబుల్ 4 లో ఇవ్వబడ్డాయి. పట్టిక 4. మార్చి 2018 లో వివిధ రాష్ట్రాల్లో వచ్చిన ప్రధాన ఉత్పత్తులు

పట్టిక 4. మార్చి 2018లో వివిధ రాష్ట్రాలలో ఉత్పత్తి అయిన ప్రధాన ఉత్పత్తులు

| ఉత్పత్తి | టన్నుల్లో పరిమాణం | రాష్ట్రాలవారీగా మొత్తం ఉత్పత్తి % |
|---|---|---|
| కేరళ | | |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 1310.22 | 7.96 |
| స్క్విడ్ | 1191.69 | 7.24 |
| కటిల్ ఫిష్ | 1100.52 | 6.68 |
| ఇండియన్ మాకెరెల్ | 1051.40 | 6.38 |
| ట్యూనా | 1028.55 | 6.25 |
| కర్ణాటక | | |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 1923.63 | 24.54 |
| ఇండియన్ మాకెరెల్ | 1097.43 | 14.00 |
| లిజార్డ్ ఫిష్ | 879.02 | 11.22 |
| ఇండియన్ స్కాడ్ | 813.54 | 10.38 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 487.99 | 6.23 |
| గోవా | | |
| ఇండియన్ మాకెరెల్ | 1441.00 | 32.24 |
| మూన్ ఫిష్ | 764.55 | 17.11 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 465.90 | 10.42 |
| హార్స్ మాకెరల్ | 317.20 | 7.10 |
| స్క్విడ్ | 311.00 | 6.96 |
| మహారాష్ట్ర | | |
| రిబ్బన్ ఫిష్ | 734.15 | 11.98 |
| స్క్విడ్ | 647.61 | 10.57 |
| ఇండియన్ మాకెరెల్ | 624.74 | 10.19 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 590.39 | 9.63 |
| బ్రౌన్ రొయ్యలు | 473.08 | 7.72 |
| గుజరాత్ | | |
| స్క్విడ్ | 2829.50 | 16.22 |
| రిబ్బన్ ఫిష్ | 2505.00 | 14.36 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 1969.20 | 11.29 |
| కటిల్ ఫిష్ | 1232.00 | 7.06 |
| క్యాట్ ఫిష్ | 1058.60 | 6.07 |
| తమిళనాడు | | |
| కటిల్ ఫిష్ | 511.27 | 17.06 |
| ట్యూనా | 415.12 | 13.85 |
| స్క్విడ్ | 280.43 | 9.36 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 150.59 | 5.03 |
| పింక్ రొయ్యలు | 103.32 | 3.45 |
| ఆంధ్రప్రదేశ్ | | |
| ట్యూనా | 489.65 | 20.61 |
| బ్రౌన్ రొయ్యలు | 315.19 | 13.27 |
| తెల్ల రొయ్యలు | 239.13 | 10.07 |
| పింక్ రొయ్యలు | 203.95 | 8.59 |
| రిబ్బన్ ఫిష్ | 172.72 | 7.27 |
| ఒడిషా | | |
| క్రాకర్ | 378.56 | 19.95 |
| సముద్రరొయ్యలు (కారిక్కడి) | 276.12 | 14.55 |
| రిబ్బన్ ఫిష్ | 122.24 | 6.44 |
| గోల్డెన్ యాంక్రోవి | 114.35 | 6.03 |
| సముద్ర పీతలు | 111.44 | 5.87 |
| పశ్చిమబెంగాల్ | | |
| క్రాకర్స్ | 313.84 | 12.11 |
| బాంబే డక్ | 192.53 | 7.43 |
| సముద్ర రొయ్యలు (కారుక్కుడి) | 181.34 | 7.00 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 178.12 | 6.88 |
| కటిల్ ఫిష్ | 157.36 | 6.07 |




చిత్రం.6. మార్చి2018లో పశ్చిమతీరంలో లభించిన మత్స్యసంపద (టన్నుల్లో)

## హార్బర్ వారీగా ఉత్పత్తి

6 & 7 పట్టికలో పశ్చిమ మరియు తూర్పు తీరాల వెంబడి ఎంపిక చేసిన హార్బర్లలో మార్చి నెలలో నమోదు చేసిన చేపల ఉత్పత్తి వివరాలు ఉన్నాయి. 47 హార్బర్లలో బేపూర్ గరిష్ఠంగా 11518.08 టన్నుల (18%) ఉత్పత్తి నమోదు చేసింది. దాని తరువాత స్థానంలో పోర్ బందర్ 6514.74 టన్నుల (10%) తో ఉంది.

## ఫోకస్ ఏరియా

5891.50 టన్నుల (9%) పరిమాణంతో వీరావల్ హార్బర్, 5391.12 టన్నుల (8%)తో మంగుళూరు తర్వాత స్థానాల్లో ఉన్నాయి. తూర్పు తీరం వెంబడి, అత్యధికంగా ఉత్పత్తి చేసిన హార్బర్ విశాఖపట్నం. ఇక్కడ 1660.32 టన్నులు (>2%) ఉత్పత్తి నమోదు అయింది. చిన్నముట్టం నౌకాశ్రయం (19.09 టన్నులు) తక్కువ పరిమాణంలో ఉత్పత్తి నమోదుచేసింది.

బోట్ల రాక ఆధారంగా అంచనాలు




మార్చి 2018లో మొత్తం 27512 పడవల రాకపోకలు నమోదయ్యాయి, వీటిలో అత్యధిక సంఖ్యలో పడవ రాకపోకలు వీరావాల్ నౌకాశ్రయంలో నమోదు చేయబడ్డాయి (3786). 2883 సంఖ్యతో పోర్బందర్ నౌకాశ్రయం తదుపరి స్థానంలో ఉంది. 47 నౌకాశ్రయాలలో 4 మాత్రమే 1000 కి పైగా పడవ రాకపోకలను నమోదు చేశాయి. వాటి వివరాలు పట్టిక 5లో ఇవ్వబడ్డాయి. నౌకాశ్రయాల వద్ద తమ ఉత్పత్తిచేసిన ఫిషింగ్ ఓడల్లో 75% ట్రావెలర్స్ చెందినవి మరియు మిగిలిన ల్యాండింగ్‌లు పర్స్ సైనర్స్, రింగ్ సైనర్స్, గిల్ నెట్టర్స్, లాంగ్ లైనర్స్ మరియు సాంప్రదాయ చేతిపనులవి ఉన్నాయి.

| క్రమసంఖ్య. | ఫిషింగ్ హార్బర్ | రాష్ట్రం | నమోదు అయిన బోట్ల సంఖ్య |
|---|---|---|---|
| 1 | వీరావల్ | గుజరాత్ | 3786 |
| 2 | పోరుబందర్ | గుజరాత్ | 2883 |
| 3 | మాంగ్రోల్ | గుజరాత్ | 2504 |
| 4 | మంగళూరు | కర్ణాటక | 1763 |

పట్టిక 6. గణాంకాలను పోల్చుతూ విశ్లేషణ

| జనవరి 2018 | ఫిబ్రవరి 2018 | మార్చి 2018 | మొత్తం ఉత్పత్తి |
|---|---|---|---|
| | 86,568.64 టన్నులు | 61,463.55 t | 62,203.72 t |
| పెలాజిక్ ఫిన్ ఫిషెస్ ఉత్పత్తి | 37,443.01 t (43%) | 27,282.94 t (44%) | 24,254.18 t (39%) |
| డిమెర్సెల్ ఫిన్ ఫిష్ ఉత్పత్తి | 27,540.88 t (32%) | 18,369.24 t (30%) | 20,134.22 t (32%) |
| షెల్ ఫిష్ ఉత్పత్తి | 21,584.75 t (25%) | 15,811.37 t (26%) | 17,815.32 t (29%) |

| గరిష్టంగా రికార్డు అయిన స్పెసీస్ ఉత్పత్తి | రిబ్బన్ ఫిష్ (9%) | స్క్విడ్ (10%) | స్క్విడ్ (9%) |
|---|---|---|---|
| అత్యధికంగా ఉత్పత్తి చేసిన రాష్ట్రం | గుజరాత్ (30%) | గుజరాత్ (32%) | గుజరాత్ (28%) |
| అత్యధికంగా ఉత్పత్తి చేసిన హార్బర్ | బేపోర్ (13%) | వీరావల్ (14%) | బేపోర్ (18%) |
| మొత్తం బోట్లు రాక | 33,568 26, | 964 | 27,512 |

★శాతంలో మొత్తంఉత్పత్తి

### తులనాత్మక విశ్లేషణ

మునుపటి నెలలతో మార్చి డేటాను టేబుల్ 6లో పోల్చి చూపించడం జరిగింది. ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో మొత్తం చేపల ఉత్పత్తి 750 టన్నులు పెరిగింది. 5% తగ్గినప్పటికీ పెలాజిక్ ఫిన్‌ఫిష్ అగ్రస్థానంలో నిలిచింది. డెమెర్సల్ ఫిన్ ఫిష్ వాటా 2% పెరిగింది మరియు షెల్ఫిష్ ల్యాండింగ్ శాతం వాటా 3% పెరిగింది. ఉత్పత్తి అయిన వివిధ మత్స్య ఉత్పత్తుల్లో స్క్విడ్ అగ్రస్థానంలో ఉంది. 9% వాటాను కలిగి ఉంది. ల్యాండింగ్ విషయంలో గుజరాత్ రాష్ట్రం అగ్రస్థానంలో కొనసాగింది. అయితే బేపూర్ నౌకాశ్రయం గరిష్ట ఉత్పత్తి సాధించింది. వీరావాల్‌ను రెండవ స్థానానికి పడిపోయింది. నమోదైన మొత్తం పడవల రాకపోకల సంఖ్య 2% మరియు షెల్ఫిష్ ల్యాండింగ్ శాతం వాటా 3% పెరిగింది. ఉత్పత్తి అయిన వివిధ మత్స్య ఉత్పత్తుల్లో స్క్విడ్ అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం క్యాచ్‌లో 9% వాటాను కలిగి ఉంది. ఉత్పత్తి విషయంలో గుజరాత్ అగ్రస్థానంలో కొనసాగింది. అయితే

## ఫోకస్ ఏరియా

బేపూర్ నౌకాశ్రయం గరిష్ట క్యాచ్ రికార్డులతో హార్బర్లలో అగ్రస్థానాన్ని నిలుపుకుంది, వీరవాల్‌ను రెండవ స్థానానికి పడిపోయింది. ఫిబ్రవరితో పోల్చితే మార్చిలో మొత్తం పడవల రాకపోకల సంఖ్య 500 కు పైగా పెరిగింది.

ముగింపు

మార్చి 2018లో, మొత్తం 62203.72 టన్నుల సముద్ర మత్స్య వనరులు భారతదేశంలోని 47 ప్రధాన చేపల నౌకాశ్రయాలలోకి వచ్చాయి. ఇందులో పెలాజిక్ ఫిన్‌ఫిష్‌లు డీమెర్సల్ ఫిన్‌ఫిష్‌లు మరియు షెల్ ఫిష్ స్టాక్‌ల కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్నాయి. మత్స్య ఉత్పత్తుల వారీగా ల్యాండింగ్లను పరిశీలిస్తే, స్క్విడ్ ప్రధానంగాఉంది. పశ్చిమ తీరప్రాంతాల నుండి ల్యాండింగ్‌లు మొత్తం క్యాచ్‌లో 84% కంటే ఎక్కువ ఉంది. మరియు నైరుతి తీరం 46% కంటే ఎక్కువ వాటాను అందించింది. గుజరాత్ రాష్ట్రం 9 సముద్ర రాష్ట్రాలలో అత్యధిక ఉత్పత్తి నమోదు చేసింది. 47 హార్బర్లలో 14 1000 టన్నులకు పైగా చేపలను ఉత్పత్తి నమోదు చేశాయి. బేపూర్ నౌకాశ్రయం అత్యధికంగా నమోదు చేసింది. వీరవాల్ నుండి గరిష్ట సంఖ్యలో పడవ రాకపోకలు నమోదయ్యాయి.

# ఆకీ బాధితుల కోసం పూతుర్రై వద్ద మినీ ఎగ్జిబిషన్

మార్చి 28 న కన్యాకుమారి జిల్లాలోని సెయింట్ జాన్, బాప్టిస్ట్ కమ్యూనిటీ హాల్, పూతుర్రై వద్ద కన్యాకుమారి జిల్లాలో ఓకి బాధితుల కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన వన్డే మినీ ఎగ్జిబిషన్‌లో ఎంపెడా సబ్ రీజినల్ డివిజన్, టుటికోరిన్ పాల్గొంది. ఈ ప్రదర్శనను కన్యాకుమారి జిల్లాలోని నాగర్‌కోయిల్ లో మిస్టర్ రమేష్ చెల్లాదుర్రై నిర్వహించారు. జర్మనీలో స్థిరపడ్డాడు మరియు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీలో గ్రౌండ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. మత్స్యకారుల భద్రత మరియు సాధికారికత కోసం ఏర్పాటుచేయబడింది. ప్రదర్శన ప్రధాన ఉద్దేశం “మత్స్యకారుల భద్రత మరియు సాధికారత”. వివిధ ఎన్జీఓలు, ప్రైవేట్, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన మత్స్య శాఖ, నిఫాట్, కొచ్చిన్ మరియు జిల్లా పారిశ్రామిక కేంద్రాల ఎగ్జిబిటర్లు ఫిషింగ్ పరిశ్రమకు సంబంధించిన తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఫిష్ ఫైండర్, జిపిఎస్, రేడియో టెలిఫోన్ వంటి కమ్యూనికేషన్ పరికరాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో సుమారు 14 మంది ఎగ్జిబిటర్లు పాల్గొన్నారు మరియు తోథూర్ పరిసరాల్లోని 500 మంది మత్స్యకారులు ఈ ప్రదర్శనకు వచ్చారు.




పందర్శకులతో ఎంపెడా డిప్యూటీ డైరెక్టర్ మిస్టర్.జయబాల్ సంభాషణ

అదే వేదికపై కమ్యూనికేషన్ సెషన్ కూడా జరిగింది. సెషన్‌లో, ఎంపెడా కార్యకలాపాలు, పథకాలు, నెట్‌ఫిష్ కార్యకలాపాలను మత్స్యకారులకు వివరించారు. ఈ ప్రదర్శన ఫిషింగ్ కమ్యూనిటీకి ఎంతో ఉపయోగకరంగా ఉంది. రాష్ట్ర / కేంద్ర ప్రభుత్వాల పథకాల గురించి తెలుసుకునే అవకాశం వచ్చింది.

## ఇంఫాల్‌లో 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (ఐ.ఎస్.సి.) 105వ ఎడిషన్‌ను గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 16 మార్చి, 2018 న ఇంఫాల్‌లోని మణిపూర్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈశాన్య భారతదేశంలో భారత సైన్స్ కాంగ్రెస్ జరగడం చరిత్రలో రెండవసారి. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఆవిష్కరణలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టింది. "సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా ఫలాలు అందరికీ అందేలా చూడడం" కార్యక్రమం యొక్క థీమ్ గా ఉంది.

ఇందులో డాక్టర్ హర్ష్ వర్ధన్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి; డాక్టర్ నజ్మా హెప్తుల్లా, మణిపూర్ గవర్నర్; మిస్టర్ బిరెన్ సింగ్, మణిపూర్ ముఖ్యమంత్రి; మిస్టర్ జితేంద్ర సింగ్, నార్త్ ఈస్ట్ రీజియన్ అభివృద్ధి శాఖ రాష్ట్ర మంత్రి; ప్రొఫెసర్ ఆది ప్రసాద్ పాండే, మణిపూర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్; ప్రారంభ కార్యక్రమంలో ఐఎస్సి అసోసియేషన్ జనరల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ అచ్యుత సమంతా కూడా పాల్గొన్నారు.

ప్రైడ్ ఆఫ్ ఇండియా ఎక్స్ పోను కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంట్ & ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ అండ్ ఎర్త్ సైన్సెస మంత్రి డాక్టర్ హర్ష్ వర్ధన్ ప్రారంభించారు.

ఈ ప్రాంతంలో సముద్ర ఆహారం మరియు ఆక్వాకల్చర్ కు ప్రాచుర్యం కల్పించే కార్యక్రమంలో ఎంపెడా పాల్గొంది. మణిపురీలు చేపల ప్రియులు. చేపల ఉత్పత్తుల లభ్యత గురించి వివిధ ప్రాంతాల పలు ప్రశ్నలు వచ్చాయి. వీటికి సమాధానాలు ఇవ్వడం జరిగింది.

ఎంపెడా ఆక్వాకల్చర్ మరియు ఎగుమతి ప్రమోషన్ పై వివిధ ప్రచురణలను అక్కడ ప్రదర్శించడం జరిగింది. ఆక్వాకల్చర్ మరియు చేపల నిర్వహణలపై పలు వీడియోలు చూపించడం జరిగింది. విద్యార్థులు, రైతులు, శాస్త్రవేత్తలు వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు పెద్ద సంఖ్యలో ఎంపెడా స్టాల్‌ను సందర్శించారు. ఎంపిఇడిఎ ప్రాంతీయ విభాగం, కోల్‌కతా, సబ్ రీజినల్ డివిజన్, గువహతి ఈ ఫెయిర్‌లో స్టాల్ ను సమన్వయపరిచాయి.



ఎంపెడా కార్యకలాపాల గురించి సందర్శకులకు వివరించిన ప్రతినిధులు

## ఒడిశాలో ఎంఎస్ఎంఇ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ 2018

ఒడిశా ప్రభుత్వ ఎంఎస్ఎంఇ విభాగం నిర్వహించిన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వీక్ 2018 లో భాగంగా ఒడిశా ఎంఎస్ఎంఇ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ 2018 జరిగింది. ఆహార ప్రాసెసింగ్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఒడిశాలోని భువనేశ్వర్ లోని ఐడికో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 5–10, మార్చి 2018 మధ్య వాణిజ్య ప్రదర్శన జరిగింది.

ఒడిశా ముఖ్యమంత్రి శ్రీ నవీన్ పట్నాయక్ 5 మార్చి 2018 న వాణిజ్య ఉత్సవాన్ని ప్రారంభించారు. ఎంఎస్ఎంఇ మంత్రి శ్రీ ప్రఫుల్లా సమల్, ఎంఎస్ఎంఇ విభాగం అదనపు ప్రధాన కార్యదర్శి తో పాటు ప్రారంభ కార్యక్రమంలో ఒడిశా మరియు వివిధ విభాగాలకు చెందిన ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

ఎగ్జిబిషన్ థీమ్ ఫుడ్ ప్రాసెసింగ్ ను ఉద్దేశించ ఉంది. ఫుడ్ ప్రాసెసింగ్, ఇంజనీరింగ్, కెమికల్, ప్రభుత్వ రంగం, హస్తకళలు మరియు వస్త్ర రంగం మొదలైన రంగాలు ఇక్కడ ప్రదర్శించారు.

ఎంపెడా ప్రాంతీయ విభాగం, భువనేశ్వర్ పోస్టర్లు మరియు బ్యానర్‌ల ద్వారా సంస్థ కార్యకలాపాలను ప్రదర్శించేందుకు స్టాల్‌ను ఏర్పాటు చేసింది. మొదటి రోజు ఎంపెడా డైరెక్టర్ (మార్కెటింగ్) శ్రీ టి. డోలా శంకర్ మరియు కోల్‌కతాలోని ప్రాంతీయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ షాజీ స్టాల్‌ను సందర్శించారు. మిస్టర్ యు. సి. మోహపాత్ర, డిప్యూటీ డైరెక్టర్, మిస్టర్ తంబాడ నరేష్ విష్ణు, అసిస్టెంట్. డైరెక్టర్, మిస్టర్ ఎస్. దుర్గా రావు, ఫీల్డ్ సూపర్‌వైజర్, ఎంపిడిఎ రీజినల్ డివిజన్ సిబ్బంది, భువనేశ్వర్ ఈ స్టాల్‌ను నిర్వహించారు.

ఎంపెడా స్టాల్ పెవిలియన్ –2 (హాల్–బి, స్టాల్ నెం .27) లో ఉంది. 3 mx 3 m స్టాల్. చాలా మంది సందర్శకులు ఇక్కడకు వచ్చారు. రొయ్యల పొలాల నిర్మాణం, చెరువు తయారీ, చెరువుల నిర్వహణ, హార్వెస్ట్, సీఫుడ్ మరియు సాగు రొయ్యల పరీక్షా సౌకర్యాలు, ప్రాసెసింగ్ మరియు ఎగుమతి, ధృవీకరణ, పడవ నమోదుతో పాటు సాంకేతిక దిశానిర్దేశం గురించి అడిగి తెలుసుకున్నారు. ఐస్ ప్లాంట్, ప్రాసెసింగ్ ప్లాంట్, మరియు సముద్రపు ఆహార నాణ్యతను కాపాడటానికి ఆధునిక నిర్వహణ పద్ధతులు అడిగి తెలుసుకున్నారు. ప్రాసెసింగ్ మరియు తగిన నాణ్యత నియంత్రణ చర్యలు మొదలైనవి తెలియజేయడం జరిగింది. వ్యవస్థాపకులు, రైతులు / సందర్శకుల ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఆక్వాకల్చర్‌లో యాంటీబయాటిక్స్ దుర్వినియోగంపై కరపత్రాలు, సీ బాస్, పీత, గిఫ్ట్ టిలాపియాపై ప్రదర్శన వంటివి పంపిణీ చేయబడ్డాయి. ఈ స్టాల్ పెద్ద సంఖ్యలో రైతులు / పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలను ఆకర్షించింది.

# పది భారతీయ మత్స్య సంపదను గుర్తించిన MSC ధృవీకరణ



ది ప్రైడ్ ఆఫ్ ఇండియా ఎక్స్ పో ను ప్రారంభించిన కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్.హర్షవర్ధన్

భారతదేశానికి చెందిన పదిరకాల సముద్ర మత్స్య సంపదను లండన్ లోని మెరైన్ స్టీవార్డ్షిప్ కౌన్సిల్ (ఎంఎస్సి) ఎకో-లేబులింగ్ ధృవీకరణ పొందటానికి లక్ష్యంగా గుర్తించబడ్డాయి. తమిళనాడు మండపం నుండి గిల్ నెట్ లో పట్టుబడిన బ్లూ స్విమ్మింగ్ క్రాప్; కొల్లం నుండి ట్రాల్ ద్వారా దొరికిన రొయ్యలు; కొల్లం నుండి ట్రాల్ ద్వారా రెండ్ రింగ్ రొయ్యలు; మండపం; కొల్లం నుండి ట్రాల్ ద్వారా లబించిన కటిల్ ఫిష్; నాగర్‌కోయిల్ మరియు కన్యాకుమారి నుండి ఎండ్రకాయలు; లక్షద్వీప్ నుండి హుక్ మరియు లైన్ ద్వారా స్కిప్జాక్ ట్యూనా; నైరుతి తీరం నుండి ట్రాల్ ద్వారా దొరికే జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ లు సముద్ర మత్స్య రంగంలో గుర్తించిన పది మత్స్య సంపద. ఈ ప్యానెల్ లో సముద్ర శాస్త్రవేత్తలు, మత్స్య ఎగుమతిదారులు, చిల్లర వ్యాపారులు మరియు మత్స్యకారులు ఉన్నారు. మత్స్య సంపద మెరుగుదల ప్రాజెక్టులను (ఎఫ్ఐపి) సాధారణ వాటాదారుల సంప్రదింపుల కింద ప్రారంభించాలని కూడా ప్యానెల్ నిర్ణయించింది. విదేశీ మార్కెట్లో మెరగుదల కోసం అవసరమైన ఎండార్స్ మెంట్ అయిన ఎంఎస్‌సి ధృవీకరణను పొందటానికి వాటాదారులచే అనేక వ్యూహాలను రూపొందించారు. ఎంఎస్‌సి ధృవీకరణ ప్రక్రియపై చర్చించడానికి ఎంఎస్‌సి, సిఎమ్ఎఫ్ఆర్ఐ మరియు వరల్డ్ వైల్డ్‌లైఫ్ ఫండ్-ఇండియా (డబ్ల్యుడబ్ల్యుఎఫ్) నాయకత్వంలో సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్



105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సదస్సును ప్రారంభించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ

ఇనిస్టిట్యూట్ (సిఎమ్ఎఫ్ఆర్ఐ) లో సమావేశమైన ప్యానెల్, అమలు చేయడానికి ఏకగ్రీవ ప్రయత్నాలు అవసరమని అంగీకరించాయి.

మత్స్య మెరుగుదల పర్యావరణ లేబులింగ్ ధృవీకరణను పొందటానికి ప్రణాళికలు వేస్తుంది. భారతదేశంలో సముద్ర మత్స్య సంపదను



ప్రైడ్ ఆఫ్ ఇండియా ఎక్స్‌పో 2018లో భాగంగా స్టాల్ వద్ద నిర్వాహకులతో ఎంపెడా ప్రతినిధులు

నిలబెట్టడానికి నియంత్రించాల్సిన ప్రధాన సమస్యలపై అధిక దోపిడీ మరియు క్రమబద్ధీకరించని చేపలు పట్టడం వంటివి ఉన్నాయని వాటాదారుల సమావేశంలో హైలైట్ చేశారు. వాటాదారులను క్రమం తప్పకుండా సంప్రదించవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

"చేపల నిల్వలను నిలబెట్టడం, పర్యావరణ ప్రభావాలను తగ్గించడం మరియు మత్స్య సంపదను సమర్థవంతంగా నిర్వహించడం కోసం స్వీయ నిబంధనలు అవసరం" అని ప్యానెల్ చర్చలో ఎంఎస్సి యొక్క వరల్డ్ ప్రోగ్రామ్ డెవలప్ మెంట్ హెడ్ డాక్టర్ యెమి ఒలోరుంటుయ్ చెప్పారు.

విదేశీ మార్కెట్లలో వారి ఆమోదయోగ్యతను పెంచడానికి మత్స్య సంపదను కాపాడుకోవడం చాలా ముఖ్యమని ఆమె అన్నారు. "ఈ రోజు, స్థిరంగా లేని మత్స్య ఉత్పత్తులను అమ్మడం చాలా ప్రమాదకర వ్యాపారం" అని గుర్తుచేశారు.

"సస్టైనబిలిటీ మత్స్యకారుల్లో పోటీని సృష్టిం.. మత్స్య రంగంలో సానుకూల మార్పులకు మరియు వినియోగదారుల అవకాశాలను పెంపొదిస్తుంది. పర్యావరణ-లేబులింగ్ ముఖ్య లక్ష్యం సాధికార మరియు పర్యావరణ హితంగా ఉండే ఉత్పత్తికి దోహదపడుతుంది. వ్యర్థాలను నిరోధిస్తుంది. నిబంధనలు అతిక్రమణ లేకుండా చేస్తుంది. పర్యావరణ నిర్వహణ ద్వారా మంచి ఫలితం వస్తుందని డాక్టర్ యెమి అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం 28 శాతం మత్స్య సంపద ఎక్కువగా ఉంది .

ఎంఎస్‌సి ధృవీకరణ పొందటానికి రోడ్‌మ్యాప్‌ను ప్రదర్శిస్తూ, సిఎమ్ఎఫ్ఆర్ఐ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సునీల్ మొహమ్మద్ మాట్లాడుతూ, ఈ ధృవీకరణ వల్ల దేశంలోని మత్స్య పరిశ్రమకు మెరుగైన ఆర్థిక అవకాశాలు మరియు మార్కెట్ సదుపాయం లభిస్తుందన్నారు. అంతేకాకుండా భారతీయ నాణ్యతకు అంతర్జాతీయ ఖ్యాతిని పెంచుతుంది. "ఎకో-లేబులింగ్ ధృవీకరణ ప్రస్తుతం 4 శాతం ఉన్న మత్స్య ఎగుమతిలో భారతదేశ వాటాను పెంచుతుంది. యూరోపియన్ మరియు ఉత్తర అమెరికా దేశాలలో గుర్తించిన మార్కెట్లలో వాటా పొందడానికి సహాయపడుతుంద" న్నారు. "36 దేశాల నుండి 338 ఎంఎస్సి సర్టిఫికేట్ పొందిన మత్స్యకారులలో, భారతదేశం ఇప్పటివరకు అష్టముడి సరస్సులో క్లామ్ ఫిషరీ మాత్రమే ఉంది. అని డాక్టర్ సునీల్ మొహమ్మద్ గుర్తు చేశారు.

## 'సస్టైనబుల్ సీఫుడ్ నెట్‌వర్క్' ప్రారంభం

